క్లుప్తంగా

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వినతి



డీఐఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న టీజీవీపీ నాయకులు

సూర్యాపేటటౌన్ : తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాని టీజీవీపీ డివిజన్ అధ్యక్షుడు గుగులోత్ మోహన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో టీజీవీపీ ఆధ్వర్యంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.5300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విష్ణు, మనోజ్, సందేశ్, తనీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

బీవీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా దేవదానం



చివ్వెంల : భారత వికలాంగ హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని గుంజలూరు గ్రామానికి చెందిన బొలికొండ దేవదానం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం దేవదానం మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన మండల, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగుల సమస్యల పట్ల తనవంతు పోరాటం చేస్తానన్నారు.

విద్యాశాఖలో విలీనం చేసి పర్మనెంట్ చేయాలి

అర్వపల్లి : సమగ్రశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)లో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం నాయకుడు, సీఆర్పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎస్ఎస్ఏలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, ఆలోపు కేడర్లను బట్టి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ఆయన వెంట సీఆర్పీ జానయ్య, కొండల్, కవిత, సునీత, సరిత ఉన్నారు.

పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

సూర్యాపేట రూరల్ : అస్థిత్వం ఎన్‌జీఓ సంస్థ ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాలకు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అక్షర ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు బత్తుల దామోదర్‌రెడ్డి అన్నారు. అస్థిత్వం ఎన్‌జీఓ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాజానాయక్ తండాలోని ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయానికి సోమవారం పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కొండ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా పోస్టు భర్తీ చేయాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐదారేళ్ల నుంచి ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఆయా పోస్టును వెంటనే భర్తీ చేయాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కేసాని రాహుల్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై సోమవారం మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ ఒక్కరే ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సమావేశాలు, ప్రభుత్వ పనులు, సర్వేలకు టీచర్ వెళ్తే కేంద్రాన్ని మూసివేయాల్సి వస్తోందని చెప్పారు.

కోతుల స్వైరవిహారం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం కోతుల మంద స్వైరవిహారం చేసింది. పిల్లలను ఆటలు ఆడించడానికి పాఠశాల ఆటస్థలంలోకి వెళ్తున్న పీడీ సోమయ్య, పాఠశాల ఆవరణలో ఉన్న ఉపాధ్యాయులు ఇందిర, రాజ్యలక్ష్మి, వెంకట్‌లపై కోతులు దాడికి యత్నించాయి. ఈ క్రమంలో వారు తప్పించుకున్నారు. మూత్రశాలలకు వెళ్తున్న విద్యార్థులపై కూడా కోతులు దాడికి యత్నించాయి. దీంతో పిల్లలు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలోకి రావాలంటేనే జంకుతున్నారు.

రాంపాక సైదులుకు నివాళి

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపాక మంజుల భర్త రాంపాక సైదులు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. దీంతో సైదులు మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, లింగయ్య, యాకయ్య ఉన్నారు.

తీరనున్న ప్రయాణికుల కష్టాలు

- తిమ్మాపురం – సంగెం – నూతనకల్ రోడ్డు విస్తరణకు మోక్షం
- పనులు చేపట్టేందుకు రహదారులను పరిశీలించిన అధికారులు
- రోడ్ల విస్తరణతోపాటు ఆరుచోట్ల బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రణాళికలు



తిమ్మాపురం-సంగెం రహదారిపై ఉన్న గుంతలు



తిమ్మాపురం-సంగెం రహదారిపై కోడూరు వద్ద వరదలో నుంచి ట్రాక్టర్‌పై వెళ్తున్న ప్రయాణికులు

అర్వపల్లి : వర్షాలు పడిన ప్రతిసారి పలు రహదారులపై వాగులు పొంగి పూర్తిగా రాకపోకలు నిలిచిపోతుంటాయి. కొన్ని గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని వరదలు తగ్గే వరకు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం నుంచి సంగెం, తుంగతుర్తి మండలం సంగెం నుంచి నూతనకల్ మండల కేంద్రాలకు వెళ్లే రహదారుల పరిస్థితి అలాగే ఉంటుంది. వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు ఎటూ వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఆ రహదారులను విస్తరించాలని, పలు చోట్ల బ్రిడ్జిలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా అధికారులను కోరుతున్నారు. చివరకు స్పందించిన ప్రభుత్వం రోడ్ల విస్తరణ, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.

రెండు రోడ్ల విస్తరణకు రూ.32కోట్లు..

2023–24 సంవత్సరానికి గాను సీఆర్ఆర్ నుంచి రూ.32కోట్లు మంజూరయ్యాయి. తిమ్మాపురం-సంగెం రహదారి విస్తరణరకు రూ.20 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో 14 కి.మీ రహదారి విస్తరణ, ఈ రహదారిపై 6చోట్ల వాగులపై వంతెనల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ఈ రహదారిలో భాగంగా తుంగతుర్తి మండలం సంగెం నుంచి నూతనకల్ మండల కేంద్రం వరకు 4.70 కి.మీ రహదారిని విస్తరించి అవసరమైన చోట వంతెనలు నిర్మిస్తారు. ఇందుకోసం రూ.12కోట్లు మంజూరు చేశారు. ఈ పనులకు సంబంధించి ప్రభుత్వం టెండర్లు పిలువనుంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ, ఈఈ, ఇతర జిల్లా అధికారులు రహదారులను పరిశీలించి వెళ్లారు. రోడ్లను విస్తరించడం, విస్తరణలో తొలగించనున్న ఇళ్లు తదితర వివరాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.

నిధుల మంజూరు హర్షణీయం



దశాబ్దాల నాటి నుంచి తిమ్మాపురం-సంగెం రహదారిపై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జిలు లేకపోవడంతో వాగులు పొంగినప్పుడు రహదారిపైకి వరద వచ్చి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించి రోడ్డు విస్తరణ, వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయం. ఈ పనులు చేపడితే ప్రయాణికులకు ఇబ్బందులు తీరుతాయి.

- గుండగాని సోమేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

టెండర్ ప్రక్రియ చేపట్టాక పనులు



కోడూరు-సంగెం, సంగెం-నూతనకల్ రోడ్ల విస్తరణ, బ్రిడ్జిల నిర్మాణానికి రూ.32 కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తయ్యాక పనులు ప్రారంభిస్తాం. తిమ్మాపురం నుంచి సంగెం మీదుగా నూతనకల్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టి అవసరమైన చోట బ్రిడ్జిలు నిర్మిస్తాం. కాగా పీఆర్ శాఖ ఉన్నతాధికారులు ఇటీవల ఈ రోడ్డును పరిశీలించి వెళ్లారు.

- గుర్రం కొండయ్య, పీఆర్ డీఈఈ

పల్లె ప్రజలకు అందుబాటులో వైద్యం



ఆరోగ్య ఉపకేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, తదితరులు

పెన్‌పహాడ్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. అనంతారంలో రూ. 20లక్షల వ్యయంతో చేపట్టిన ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వైద్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు, మండల వైద్యాధికారి స్రవంతి, దంతాల వెంకన్న, చిట్టిపు నారాయణరెడ్డి, కట్ల నాగార్జున, మైసయ్య, జినకల నాగార్జున, దండెంపల్లి సత్యనారాయణ, సత్తిరెడ్డి, నాగయ్య, మైబెల్లి, విజయ్, కృష్ణ, శ్రీకాంత్, ఆశా వర్కర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ ఘనత కేసీఆర్‌దే



రైతులకు రుణమాఫీ పత్రాలను అందజేస్తున్న గుడిపాటి సైదులు, తదితరులు

తుంగతుర్తి : రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సొసైటీలో రైతులకు రుణమాఫీ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. సొసైటీ పరిధిలో 517 మంది రైతులకు గాను రూ.1.68కోట్ల రుణమాఫీ పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగతా 252 మంది రైతులకు త్వరలోనే రుణమాఫీ పత్రాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు నూతన రుణాలు అందజేస్తామని, ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యాదగిరి, రవీందర్‌రెడ్డి, సీఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని దేవునిగుట్ట తండాలో ఆరాధ్య ఫౌండేషన్ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా గుగులోతు రమేష్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు, ప్రసన్నకుమార్, అభిలాష్, గుగులోతు జయపాల్‌నాయక్‌లు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బలహీనవర్గాలపై చిన్నచూపు తగదు



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భానుపురి : రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ తమ అధ్యక్ష పదవులను అగ్రవర్ణాలకే కేటాయిస్తున్నాయని, బడుగు, బలహీన వర్గాలను చిన్నచూపు చూస్తున్నాయని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ తదితర ప్రధాన పార్టీల దిష్టిబొమ్మను ధర్మసమాజ్ పార్టీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో దహనం చేసి మాట్లాడారు. ఆయా పార్టీల వైఖరికి నిరసనగా ఈ నెల 13వ తేదీ వరకు నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్, బాలు, విజయరామరాజు, నరేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, రమేష్, నాగరాజు, సైదులు, శేఖర్, వినీత్, మురళీకృష్ణ, బాబు, అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

మూడవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు



ఆత్మకూరులో దీక్షలో కూర్చున్న నాయకులు



తుంగతుర్తిలో..

ఆత్మకూర్ (ఎస్) : ఈ నెల 18 నుంచి జరగనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం మూడవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నెల 22 వరకు రిలే నిరాహార దీక్ష చేస్తున్నామని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లును ఆమోదించి బీజేపీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ దీక్షలో సంఘం మండల అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని, ములకలపల్లి జాని, బొడ్డు మహేష్, బొడ్డు నాగార్జున, లింగయ్య, బొడ్డు సందీప్, ములకలపల్లి నరేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

తుంగతుర్తి : ఈ నెల 18 నుంచి 22వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొండగడ్పుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీలలో ఉన్న 59కులాలకు జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుపెట్టి చట్టబద్ధత కల్పించే విధంగా ప్రతిపక్షాలు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోతరాజు భానుప్రకాష్, పోతరాజు మహేష్, గడ్డం నితీన్, కడియం గోపాలకృష్ణ, చిరంజీవి, శ్రీనివాస్, వేణు, ప్రవీణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చివ్వెంల : తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పేదల కోసం వివిధ పథకాలను అమలుచేస్తుండడాన్ని హర్షిస్తూ గుంజలూరు గ్రామంలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో పీఎం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నావే అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి అంజయ్య, రాజశేఖర్, రమేష్, లక్ష్మారెడ్డి, దేవయ్య, సైదులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు



నాగారంలో అరెస్టయిన ఆశా కార్యకర్తలు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు వెళ్తున్న 25 మంది ఆశా కార్యకర్తలను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశా కార్యకర్తలు మాట్లాడారు. తమ సమస్యల పరిష్కారానికి ధర్నాకు వెళ్తున్న ఆశాలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యని అన్నారు. ఆశాలకు రూ.18వేల వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో ఆశా కార్యకర్తలు నాతి జయమ్మ, యానాల విజయలక్ష్మి, కొండేటి సంధ్య, నాతి నాగలక్ష్మి, ఖమ్మంపాటి రాంబాయి, ఆకుల రోజ, పేరాల మంజుల, ఉట్కూరి సుజాత, సంధ్య, తోట నాగలక్ష్మి, నాగమణి, శైలజ, రేణుక, దేవరకొండ మట్టమ్మ తదితరులు ఉన్నారు.

ప్రజలకు సౌకర్యాల కల్పన ప్రభుత్వ బాధ్యత



నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని

తిరుమలగిరి : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని అన్నారు. మున్సిపాలిటీ 5వ వార్డులో రహదారి గుంతలమయంగా మారి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రూ.10 వేలు అందజేసి గుంతల దారికి మరమ్మతులు చేపట్టాలని సోమవారం సిబ్బందికి సూచించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

కోదాడరూరల్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంకు ఎల్లపుడు ముందుటుందని ఆ బ్యాంక్ జోనల్ హెడ్, చీఫ్ మేనేజర్ కారే భాస్కర్‌రావు, జనరల్ మేనేజర్ ఎం.రంవీద్రబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని బ్యాంక్ బ్రాంచ్‌ను హుజూర్‌నగర్‌రోడ్‌లో నూతన కార్యాలయంలోకి మార్చిన సందర్భంగా మాట్లాడారు. డీఎస్పీ ప్రకాష్, డాక్టర్ సుబ్బారావులు బ్యాంకును ప్రారంభించారు. ఆర్‌ఎం హనుమంతరెడ్డి, సీఐ రాము, బ్రాంచ్ మేనేజర్ సౌజన్య ఉన్నారు.

విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం



తిరుమలగిరిలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు ఉపేంద్రను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోందని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సోమవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా కోట్ల రూపాయలతో పాఠశాలల్లో దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, నాగారం ఎంపీపీలు నెమురుగొమ్ముల స్నేహలత, మణి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్, వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ రమణారెడ్డి, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, మండల పంచాయతీ అధికారి మారయ్య, శిల్పిక, సురేష్, యాకన్న, రమేష్ పాల్గొన్నారు.

బీసీ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభం..

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని వశిష్ఠ పాఠశాలలో నాగారం మండలానికి చెందిన ప్రభుత్వ బీసీ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీలు నెమురుగొమ్ముల స్నేహలత, మణి, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్, వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, ఆర్‌సీఓ ఎం.షకీనా, డీసీఓ జి.అన్నపూర్ణ, ప్రిన్సిపాల్ బి.లక్ష్మమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం, కోమటిపల్లి, సూర్యానాయక్‌తండా గ్రామాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు సోమవారం ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ మారం వెంకట్‌రెడ్డి, బండి వీరారెడ్డి, గంగ వీరారెడ్డి, ఇందుర్తి శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కోటిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, చిర్రబోయిన లింగయ్య, నున్న వెంకన్న, లింగరాజు, వీరయ్య, లింగయ్య, యోగి, శ్రవణ్, శ్రీను, వెంకన్న, సైదులు, నరేష్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు దశరథరామారావు, వేణుధర్‌రెడ్డి, లింగమూర్తి, బి.రాంబాబు, కరుణాకర్‌రెడ్డి, రమేష్, ప్రభాకర్, వినయ్‌రెడ్డి, కిరణ్, సంజీవ్‌నాయక్ పాల్గొన్నారు.

నాగారం : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో డి.కొత్తపల్లికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కొంపెల్లి సతీష్, మణికంఠ, సృజన్, వెంకన్న, నరేష్, సైదులు, చంద్రయ్య, రాజేష్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా వారిని ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డి, సంపెట ఆశోక్, గంగయ్య పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మద్దిరాల : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.56.21లక్షలతో ఏర్పాటు చేస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా..

భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అన్నారు. మండలంలోని ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ సంఘాలకు చెందిన 150 మంది భవన నిర్మాణ కార్మికులు ఆయా సంఘాలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన బీఆర్ఎస్‌కేవీలో చేరుతుండడంతో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపాక మంజుల భర్త సైదులు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో అతడి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడిచర్ల సత్యనారాయణ, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, కోడి శ్రీనివాస్, తీగల వెంకన్నగౌడ్, సూరినేని నర్సింహారావు, వద్దాణం మధుసూదన్ పాల్గొన్నారు.



నూతనకల్ : విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి

నూతనకల్ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడంతో పాటు తాళ్లసింగారం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రూ. 70లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం తాళ్లసింగారం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 200 మంది విద్యార్థులకు బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి రూ.లక్షా 10వేల వ్యయంతో కొనుగోలు చేసిన బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఎంపీటీసీ ప న్నాల రమామల్లారెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి, గుగులోతు సురేందర్‌నాయక్, పన్నాల సైదిరెడ్డి, తా దూరి సైదులు, మట్టపల్లి గంగయ్య, గుగులోతు సజ్జ నాయక్, తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు



మద్దిరాల ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



అర్వపల్లి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాక సంజీవరెడ్డి స్ఫూర్తితో పోరాడాలి

తుంగతుర్తి : భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం ప్రతిఘటన పోరాటం ఎంచుకొని భూటకపు ఎన్‌కౌంటర్‌లో మరణించిన దుబ్బాక సంజీవరెడ్డి స్ఫూర్తితో పోరాడాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. దుబ్బాక సంజీవరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దుబ్బాక సంజీవరెడ్డి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిని వదిలి దున్నేవాడికి భూమి కావాలని, పీడిత ప్రజలకు విముక్తి కలగాలని, సమ సమాజ నిర్మాణం జరగాలని పోరుబాట పట్టిన విప్లవధీశాలి అని కొనియడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు వెర్పుల లక్ష్మయ్య, పేర్ల నాగయ్య, కందుకూరి కొండయ్య, కాసర్ల దుర్గయ్య, ఎల్లయ్య, నారాయణ, రేణుక, పరశురాములు, భద్రమ్మ, విజయ్, యాకూబీ, ఇమామ్ బేగం, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ నాయకుడు, ప్రతిఘటన పోరాట యోధుడు దుబ్బాక సంజీవరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సంపెట కాశయ్య అన్నారు. దుబ్బాక సంజీవరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని పసునూర్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సంజీవరెడ్డి స్మారకస్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కరుణాకర్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు కునుకుంట్ల సైదులు, అరుణోదయ రాష్ట్ర నాయకులు తడకమళ్ల సంజీవ, బయ్యం లింగయ్య, ఎనగందు ముత్తయ్య, కడారి సైదులు, నాతి ఉప్పలయ్య, బొడ్డు వీరయ్య, షేక్ ఖాసీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో దుబ్బాక సంజీవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాపంథా నాయకులు



నాగారం : పసునూర్‌లో దుబ్బాక సంజీవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా కోడి శ్రీనివాస్

మద్దిరాల : మండల గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన కోడి శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం తెలిపారు. దీంతో శ్రీనివాస్ ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రంథాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం బండరామారంలో గ్రామానికి చెందిన రుద్ర కౌసల్యకు రూ.36,000, సూర్యతండాకు చెందిన లకావత్ శాంతికి రూ.22,000 చొప్పున ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ యాకునాయక్, గడ్డం ఉప్పలయ్య, వీరబోయిన రమేష్, ఉప్పలయ్య, ఆకారపు సైదులు పాల్గొన్నారు.